# దోసి ట్లో మల్లెలు

''నాకిష్టంలేదు'' అంది ( ణీత కొద్దిగా వెనక్కి జరుగుతూ.

నమ్మలేనట్లు చూశాడు కార్తీక్. ( ణీత భుజం దాకా వెళ్లిన చేతిని వెనక్కి తీసుకున్నాడు.

పక్కనే టేబుల్ ల్యాంప్ వెలుగుత ంది. బయటకొబ్బరా కుల గలగలలపై నుండి కిటికీ గుండ రివ్వున దూసుకొచ్చిన పిల్ల తెమ్మెరకు ప్రణీత వంటి తెల్లచీర రెపరెపలాడింది. ఆమె జడలో తురిమిన మ ్ల సౌరభం క్షణంలో గదినిండా పరచుకుని అతన్ని మరిం క ఉక్కిరిబిక్కిరి చేసింది.

తొలిరాత్రి ఏదో జరుగుతుందని తెలిసినా... జరగబోయేదాని గురించి భయమూ, సిగ్గూ ఆడపిల్లకు సహజమే అని తె ర కార్తీక్ చిన్నగా నవ్వుకున్నాడు. ప్రణీత అలా ముడుచుకుపోతున్నందుక తనికి మరింత ఆనందంగా వుంది.

బెడ్‌పై నుంచి లేచి కిటికీ వరకూ వెళ్లాడు. ఒ ుట మత్తెక్కించే వెన్నెల.

''ప్రణీతా..'' పిలిచాడు.

పక్కనే వచ్చి నిలుచుంది. కొంచెం తలదించ నే ఉంది. తాను ఏర్పరచుకున్న అభిప్రాయాలకు కట్టుబడే ఉంటానన్నట్లు ఒక చలించని గాంభీర్యం ఆమె ముఖంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

కోలపల్లి ఈశ్వర్

''వెన్నెల బావుంది కదూ!'' మృదువుగా చెప్పాడు. ప్రణీత తల కొంచెం పైకెత్తి బయటకు చూసింది. ఆమె మనసులో ఏమనుకుందో అత తెలియదు.

''మనసు కూడా వెన్నెల్లా నిర్మలంగా వుండా ేది నా ప్రిన్సిపుల్. మనం భార్యాభర్తలం. ఈ రాత్రి మన పరి ుమవేదిక. పెళ్లికి ముందు ఇద్దరం. కానీ ఇకపై ఒక్కరిగానే జీవించ ుసి ఉంది''

''నాకు నచ్చదు'' అంది ప్రణీత.

''ఎందుకు?''

''ఎందుకో... అసహ్యంగా అనిపిస్తుంది. ఆ ష యాలు వినడానికి కూడా ఇష్టం వుండదు.''

''అవగాహన లేకపోవడం వల్ల అలా అనిపిస్తుంది. అయినా ఒక రుచికరమైన పదార్థం వుందనుకో. అందరూ హుషారుగా చప్పరిస్తూ తింటున్నారనుకో. అది తెలియని పదార్థమని దూరంగా విసిరికొట్టడం ఎంతవరకూ సబబు? దాని రుచేమిటో ుికి చేర్చితేనే కదా తెలిసేది?''

''గడ్డి కూడా కొ రికి రుచిగానే ఉంటుంది. అలా గని తినమంటారా?''

''ప్రణీతా... నీకర్థం కావడంలేదు. బలవంతం చేసి నిన్ను ఒప్పించడం కూడా వ్యర్థమే. సరే నీ ఇష్టం..''

''థాంక్స్'' చెప్పి వెనుదిరిగింది ప్రణీత. కార్తీక్ ఆమెనే చూస్తూండిపోయాడు.

★★★

కార్తీక్ ఎం.ఎస్సీ చేసి, ఎం.ఫిల్ కూడా పూర్తి చేశాడు. ఇప్పుడు యూనివర్శిటీ రీసెర్చి చేస్తున్నాడు. అతనికి భవిష్యత్తు గురించిన బెంగలేదు. తండ్రి లైబ్రేరియన్. ఇంకా రిటైరవ్వలేదు. చెల్లెలి పెళ్లయి భర్తతో కలిసి ముంబాయిలో ఉంటోంది. తమ్ముడు ఇంటర్ సెకండియర్. ఆ ఇంట్లో ఒకరి ఇష్టాయిష్టాలపై మరొకరి అభ్యంతరాలూ, ఆంక్షలూ వుండవు. ఎవరికి వారే క్రమశిక్షణతో,



A అడల్ట్ ఓన్లీ కథ!

తమ పరిధుల్లో తాము మెలుగుతూంటా . అలాంటి ఇంటికి కోడలిగా వచ్చినందుకు ఇప్పుడు ప్రణీతకి తో సంతోషంగా ఉంది.

ఒక చిన్న ఊళ్లో ఇంటర్‌తో చదువు ే ఇంటికే పరిమిత మైన తనలాంటి ఓ సాదాసీదా అమ్మాయి కార్తీక్ ఎందుకు ఎన్ను కున్నాడో ఆమెకు అర్థంకాని విషయం.

కట్నకానుకలు కూడా అతి సాధారణ ులోనే ఇచ్చారు. కాకపోతే ఏదో దూరపు చుట్టరికం వుంద తెలుసు. వరసకి కార్తీక్ బావ అవుతాడని కూడా చెప్పారు. ీ తనకలా పిలవాలని పించలేదు.

జుట్టు ఆరబెట్టుకుంటూ నిలువుటద్ద ఎదురుగా వచ్చి నిలు చుంది ప్రణీత. తను అందగత్తెనే అని ఆమె మ్మకం. మంచి రంగుంది. తగిన ఎత్తుంది. అయితే ఆమె యట తిరిగింది లేదు కాబట్టి ప్రేమలూ, ప్రేమలేఖలూ లాం ి విషయాలేమీ ఆమె అనుభవంలోకి రాలేదు. అందుచేత ఏపాటి సౌందర్య రాశో తనకెవరూ చెప్పలేదు.

ఇంతలో ఆమెకి ఒక విషయం స్ఫురిం ది.

రాత్రి తను వద్దనకుండా వుంటే ఏం జ ి ఉండేది? కార్తీక్ తన అందచందాలని తప్పకుండా వర్ణించివు ేవాడు.

ప్రణీత మనసులో ఎక్కడో ఒక చిన్న ంతృప్తి.

ఆమె మనసులో వీరూ మెదిలాడు. వీ అంటే ప్రణీతకి ఇష్టం. చిన్నప్పటినుండీ ఆ ఇంట్లోనే పెరిగా . ఇంచుమించు తన ఈడువాడే. వాడితో ఎన్నో కబుర్లు చెప్పే . ఇద్దరూ కలిసి అష్టాచెమ్మా, పచ్చీసు వంటి ఆటలాడుకునే ళ్లు.

తన పెళ్లి నిశ్చయం అయ్యాక ఓరోజు ి ాని అడిగింది ప్రణీత-

''నాకు పెళ్లి జరగబోతోందంటే అందరి సంతోషంగానే ఉంది. నువ్వేమో సంతోషం కాదు గదా కనీ పూర్వంలా మాట కూడా సరిగ్గా మాట్లాడడం లేదు. మొ హం చాటేసుకుని తిరుగుతున్నావు. ఎందుకు?''

''నా సంగతేంగానీ మీకు మాత్రం ఇష్టమ పెళ్లి చేసుకో వడం?''

''ఇష్టం లేకపోయినా తప్పదు. ఆడపిల్ల పె కాకుండా పుట్టింట్లో ఎంతకాలం ఉండగలదు?''

''ఇన్నాళ్లూ సుఖంగా బ్రతికినోళ్లు.. ఇకపీ మీరెన్ని కష్టాలు పడాలో! పెళ్లయిన ఆడవాళ్లకి బ్రతుకే నరకమ మ్మాయిగారూ! మా వీధిలో పంకజం సంగతే చూడండి. పో నేడాది దాకా జామపండులా, నవ్వుతూ, తుళ్లుతూ తిరిగి మనిషి ఇప్పుడు తోటకూర కాడలా అయిపోయింది. ఎప్పుడూ ఏడుస్తూ ఉంటుంది. కంసాలి కొట్టు శరభయ్య కూతురు... నా కళ్లముందు ిరిగింది. ఇప్పుడు ముగ్గురు పిల్ల లతో వేగలేక చస్తోంది. ఇవన్నీ చూశాక నాకైతే ంటే అసహ్యం అనిపిస్తూ ఉంది. మొన్న మా అయ్య పెళ్లిమాట తేబోతే ఖండించి పారేశాను. మీ సంగతే నాకు బాధగా ఉంది''

ఈ మాటలు ప్రణీత మనసులో బలంగా ుకున్నాయి. కానీ పెళ్లి జరి గింది. అయినా సరే తను ఇక్కడ కూడా వెనుక ెలాగా జీవిస్తుంది. అంతే!

★★★

కార్తీక్ మనసు మనసులో లేదు. ఎప్పుడూ ్యమనస్కంగానే తిరుగుతున్న కొడుకుని చూసి దిగులుపడిన రాధమ్మ భర్తతో ఆ విషయం ప్రస్తావించింది.

''కొత్త కదా. ఇద్దరిమధ్యా ఏదైనా అభిప్రాయ భేదాలు ఏర్పడివుండవచ్చు. కొన్నాళ్లు పోతే అవే సర్దుకుంటాయి.'' నచ్చ చెప్పాడు భర్త.

ప్రణీత పనిలో ఎవరూ వంకబెట్టలేని విధంగా, ఆ ఇంట్లో మొదటి నుంచీ వుంటున్న వ్యక్తిలా కనిపించింది రాధమ్మకు. ఏ వేళకి ఏది చేయాలో ప్రణీతకి ఎవరూ చెప్పనవసరంలేదు. వంటల విషయంలో నేర్పరితనం ఉంది.

భార్యాభర్తలిద్దరూ ఘర్షణ పడ్డట్టుగా అనిపించలేదు. ఇద్దరూ సఖ్యతగానే ఉంటున్నారు. ప్రణీత ఎక్కువగా మాట్లాడే అమ్మాయి కాదు. అవసరమున్నంత వరకే మాట్లాడుతుంది. ఎప్పుడూ ప్రసన్నంగా ఉండే ముఖం. కార్తీక్‌కి తగిన జోడీనే ఎన్నుకున్నారని అంతా అభినందించారు.

కార్తీక్, ప్రణీతలు శారీరకంగా దగ్గరైపోయారా లేక విడివిడిగానే ఉంటున్నారా అనే అనుమానం కూడా కలగకపోలేదు రాధమ్మకు. ఈ విషయం తట్టగానే ఆ కోణం నుంచి వాళ్లిద్దర్నీ గమనించడం మొదలుపెట్టింది.





## అందాల సుందరి ఆనందం

ఊహించని విజయం సొంతమైతే ఆ ఆనందా నికి అవధులే ఉండవు. మిస్ వరల్డ్-2001గా ఎంపికైన నైజీరియా సుందరి అగ్బనీ దరేగో ని చూస్తే ఆ మాట నిజమనిపించడంలేదూ? కంప్యూటర్ విద్యార్థిని అయిన పద్దెనిమిదేళ్ల ఈ అమ్మాయి దక్షిణాఫ్రికాలోని సన్‌సిటీలో జరిగిన మిస్‌వరల్డ్ పోటీలలో పాల్గొని అందాలసుందరి కిరీటాన్ని కైవసం చేసుకుంది. "ఊహించని విజయం నన్ను ఉక్కిరిబిక్కిరిచేసింది" అని చెప్పి మురిసిపో యింది. సూపర్ మోడల్ కావాలని కోరుకునే దరేగోకి గత ఏడాది మిస్‌వరల్డ్ ప్రియాంకా చోప్రా కిరీటధారణ చేసి అభినందించింది. అత్యంత ఆహ్లాదకర వాతావర ణంలో జరిగిన ఈ పోటీలలో మిస్ అరుబా 19 ఏళ్ల జెరాల్డాలీ ఫస్ట్ రన్నరప్‌గా నిలిచింది. సెకండ్ రన్న రప్‌గా మిస్ స్కాట్లాండ్ 18 ఏళ్ల జులెట్ జాన్‌హార్నీని ఎంపిక చేశారు. ఈ ఏడాది పోటీలలో పాల్గొన్న వారంతా విద్యార్థినులే కావడం విశేషం. జెరాల్డాలీ లా చదువుతుండగా, జాన్‌హార్నీ మల్టీమీడియా విద్యార్థి. వివిధ దేశాలకు చెందిన అందాలభామలు తమ అందచందాలతో సన్‌సిటీ రూపురేఖలనే మార్చివేశారు.

-రాజు

బావి దగ్గర వేన్నీళ్లు సిద్ధంగా ఉంచి ఇంట్లోకి వచ్చింది ప్రణీత. కార్తీక్ టవల్ చుట్టుకుని స్నానానికి వెళ్లాడు. కూరలు తరుగుతున్న రాధమ్మ ''అమ్మాయ్ వాడికి ఒంటిమీద ధ్యాస తక్కువ. నువ్వు దగ్గరుండి కాస్త వీపురుద్దు'' అంది.

''సరే అత్తయ్యా'' అంటూ బావి దగ్గరకు నడిచింది ప్రణీత.

ఒక్క క్షణం ఆమె కళ్ళు అతని దేహాన్ని తాకాయి.

కార్తీక్ ఆజానుబాహుడు. గుండ్రటి మొహం. కనుబొమలు, మీసాలు దట్టంగా ఉండి చూపరులను ముందుగా ఆకర్షిస్తాయి. చక్కని ముక్కు, బలమైన దవడలు, వంకరలు తిరిగిన జుట్టు మరో ఆకర్షణ. కానీ ఇప్పుడు ప్రణీత దృష్టి కార్తీక్ విశాలమైన వక్షస్థలంమీద నిలిచింది. ఛాతీపై పరుచుకున్న రోమాలు ఆమెలో తెలియని ఒక ఆసక్తిని కలిగించాయి.

బలంగా ఉన్నాయి అతని భుజాలు, కండలు.

విచిత్రంగా చూస్తున్న ప్రణీతని పక్కన చూసి ''ఏమిటి?'' అని అడిగాడు కార్తీక్.

తుళ్లిపడి గొంతు సవరించుకుని ''వుండండి. వీపు రుద్దుతాను'' అంటూ సబ్బు చేతిలోకి తీసుకుంది. ఆమె చొరవకు లోలోన ఆనందపడ్డాడు కార్తీక్.

ప్రణీత జీవితంలో మొదటిసారిగా ఆమె చేతులు పరో మగాడి వీపును తాకాయి. నీటితో తడిసి జారిపోతున్న వీపుపై ఆమె చేతులు పెట్టగానే ఏదో గిలిగింతగా అనిపించింది. చేతిలోని సబ్బు పట్టుతప్పి కిందపడిపోయింది. చటుక్కున వంగి అందుకోబోయిన ప్రణీతకి చిక్కకుండా మరింత దూరం జరిగిపోయింది సబ్బు బిళ్ల.

## గ్రేసీ సింగ్ బడాయి

'లగాన్' తర్వాత గ్రేసీ సింగ్ బడాయి ఎక్కువయింది. స్టేట్‌మెంట్స్ కూడా మార్చేస్తోంది. చూడండి మరి.

★ కథ నచ్చాలి.
★ హీరో ఎవరో ముందే చెప్పాలి.
★ నా పాత్రకు ఇంపార్టెన్స్ వుండాలి.
★ నా కాస్ట్యూమ్స్ నేనే సెలక్ట్ చేసుకుంటాను.
★ నా కాల్‌షీట్స్ ఎడ్జస్ట్ చేసి మాత్రమే నటిస్తాను. వాళ్లడిగినప్పుడు నాకు కుదరదు.

వార్నీ! నిన్నగాక మొన్న వచ్చిన ఈమెగారికి ఇన్ని రూల్సా? బాప్‌రే బాప్!



కార్తీక్ ఎడమ భుజం వెనక నుంచి ఆమె అధాటున వంగి చేయి జాపుతున్నప్పుడు తొలగి జారిన పైట... ఆమె ఇన్నాళ్లుగా ఎంతో జాగ్రత్తగా కాపాడుకున్న అద్భుత సంపదలకి తెరతీసింది. అతి మృదువుగా, సన్నగా వున్న కంఠంలో చిన్న గుటకవేయగా ఏర్పడిన కదలిక... ఎంతో గమ్మత్తుగా ఉంది.

అర్ధచంద్రాకారపు జాకెట్టు మెడ భాగం... విరుచుకుపడుతున్న లేత బరువుల్ని శతవిధాలా అదిమి పట్టడానికి ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. కార్తీక్ రెండు క్షణాలు తనన చూశాడని గమనించింది ప్రణీత. చూసింది ఎక్కడో కూడా తెలిసిపోగానే అదో రకం తొట్రుపాటుతో చప్పున పైట సరిచేసుకోబోయిరది. ఆ ప్రయత్నంలో... అతని భుజాన్ని తగిలి అదుపు తప్పి, అతనిపై వాలిపోతూ కంగారుగా అతని మెడపై చేయి వేసి తనను తాను సంబాళించుకోబోతూ... అతన్ని గట్టిగా చుట్టేసుకుంది ప్రణీత.

అనుకోకుండా రెప్పపాటులో జరిగిన సంఘటనలో అదృష్టంకొద్దీ తన కంట బడిన అరుదైన అందాలను రెప్పవేయకుండా చూస్తున్న కార్తీక్... అంతలోనే ప్రణీత తన ఒడిలో వాలి తనను అల్లుకుపోవడంతో ప్రత్యక్షంగా స్వర్గసుఖాల్ని అనుభవించసాగాడు.

రెండు చేతులతో ఆమెని ఒడిసిపట్టుకుని తన వంటికి దగ్గరగా అదుముకున్నాడు కార్తీక్. నునుపైన ఆమె తొడల స్పర్శని చీర ఆపలేదు. మరోచేతిలో ఆమె సన్నని, మెత్తని నడుము... గిలిగింతలు పెడుతోంది.

ప్రణీత ఈ లోకమే మరచిపోయింది. తనకి ఏం జరుగుతోందో తెలుసుకోలేని స్థితిలో ఉంది. కార్తీక్ బాహువుల్లో చిక్కిన ప్రణీత శరీరంలోని ప్రతి అణువు తీయని బాధతో మూలిగింది. తనువంతా ఏదో తెలియని పరవశం... అది సుఖమో, బాధో, ఆనందమో తెలియలేదు. అతని చేతివేళ్లు సుతారంగా తన మేని వీణను మీటి... ఏ దివ్యానుభూతుల రాగాల్ని పలికిస్తున్నాయోగానీ ఆ మధురగానానికి ఆమె తన్మయంతో పులకించిపోయింది. అరమోడ్పు కన్నులతో, ఆనందడోలికల్లో తేలియాడుతున్న ఆ జంటకు కాలం కదలికలే తెలియడంలేదు.

''అమ్మాయ్... అక్కడ నీ పని పూర్తయిందా?''

రాధమ్మ పిలుపుతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చిపడ్డారు కార్తీక్, ప్రణీత.

సిగ్గుతో ఎర్రబడ్డ ముఖంతో కార్తీక్‌ని వదలి ఇంట్లోకి పరుగెత్తింది ప్రణీత. అణచుకున్నా ఆగని నవ్వుని కొంగుచాటున దాచుకుంటూ వంటపనిలో అత్తకి సాయపడడానికి ఉద్యుక్తురాలైంది.

★★★

కుర్చీలో కూర్చుని పత్రిక తిరగేస్తున్న ప్రణీత మనసు ఎంతో అలజడిగా ఉంది. ఉదయం జరిగిన సంఘటన పదే పదే గుర్తొచ్చి ఆమెని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఎంతో తీయనిదీ అనుభవం. ఆ 'మజా'ని అందుకోవాలని మనసు మళ్లీ మళ్లీ తపించిపోతున్నది.

పెళ్లి చేసుకున్నవాళ్లు బాగా దగ్గరై అలా అంటుకుని తిరుగుతూ, ఒకరిని విడిచి మరొకరు ఉండలేకపోవడానికి ఈ మత్తే కారణమా? ఇదేనా వలపులోని అర్థం? ఈ సుఖాన్ని దూరం చేసుకోవడంలో ఎంత అవివేకం ఉందో ఇప్పుడు తెలిసింది తనకి. కార్తీక్ ఏమనుకున్నాడో? ఏమనుకున్నా ఇక ముందు తను అడ్డు చెప్పకూడదు.

కళ్లు మూసుకుని ఊహల్లో తేలిపోతున్న ప్రణీత ముక్కుపుటాలకి సోకిన మల్లెపూల పరిమళం ఒక్కసారిగా ఒళ్లు పులకింపచేసింది. కళ్లు తెరిచి చూసింది.

దోసిట్లో మల్లెలతో ఆమె ఎదురుగా నిలబడి నవ్వుతున్నాడు కార్తీక్... కొంటెగా.

ముసిముసి నవ్వులు నవ్వుతూ లేచి నిల్చబడింది ప్రణీత.

అతడు ఆమె జడలో మల్లెలను తురిమాడు.

ఆమె సిగ్గుల మొగ్గయింది.

అతను ఆమె భుజాలపై చేతులు వేసి మృదువుగా, ప్రేమగా ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ఆమె తన మృదువైన చేతులతో... ఎంతో అభిమానంతో అతన్ని చుట్టేసి గువ్వలా అతని వడిలో ఒదిగిపోయింది.

ఇప్పుడు వెన్నెల మరింత చల్లగా ఉంది. ☆